# శస్త్రచికిత్సల సంఖ్య పెంచండి : ఈఎస్‌ఐ సౌత్‌జోన్ కమిషనర్



అత్యవసర విభాగాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ రాజేష్‌కుమార్

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: కార్మికరాజ్య బీమా (ఈఎస్‌ఐ) ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు పెంచాలని సౌత్ జోన్ కమిషనర్ రాజేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక ఆర్సీరోడ్డులోని ఈఎస్‌ఐ ఆసుపత్రిని సందర్శించారు. ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు, ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎమర్జెన్సీ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల గురించి ఆరాతీశారు. వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ డా.శ్రీధర్‌ను కోరారు. సర్జికల్, ల్యాబ్ వస్తువులకు చెందిన కొత్త ఈఎస్‌ఐసీ రేట్ కాంట్రాక్టు వచ్చేలా చూడాలన్నారు. అన్ని విభాగాల ఓపీలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈఎస్‌ఐసీ ప్రాంతీయ అధికారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.